| | Period Ending | 31.3.2026 | 31.12.2025 | 31.3.2025 | 31.3.2026 | 31.3.2025 |
| | | Un-Audited | Un-Audited | Un-Audited | Audited | Audited |
| 1 | **Revenue from Operations** | - | - | - | | 794.62 |
| 2 | Other Operating Income | - | | - | | - |
| 3 | Other Income | 828.97 | 4.29 | 45.72 | 896.46 | 111.40 |
| | **Total Income** | **828.97** | **4.29** | **45.72** | **896.46** | **906.02** |
| 4 | **Expenses** | | | | | |
| | a) Cost of Material consumed | - | - | - | | 189.88 |
| | b) Purchase of Stock-in-Trade | - | - | - | | - |
| | c) Changes in inventories of finished goods,work-in-progress and stock-in-trade | - | - | - | | 97.57 |
| | d) Power and Fuel | 46.14 | 55.72 | 93.71 | 251.55 | 750.67 |
| | e) Employee benefits expenses | 0.06 | 3.83 | 125.82 | 121.01 | 508.64 |
| | f) Finance costs | - | - | 78.31 | 67.84 | 137.87 |
| | g) Depreciation & amortisation expense | - | 35.63 | 39.88 | 107.36 | 159.55 |
| | h) Other Expenses | 130.48 | 220.03 | 192.44 | 475.37 | 1,183.55 |
| | **Total Expenses** | **176.68** | **315.21** | **530.16** | **1,023.13** | **3,027.72** |
| 5 | **Profit Before Tax & Exceptional Items(3-4)** | **652.29** | **(310.92)** | **(484.44)** | **(126.67)** | **(2,121.70)** |
| 6 | Exceptional items | | | | | |
| 7 | **Profit Before Tax (5-6)** | **652.29** | **(310.92)** | **(484.44)** | **(126.67)** | **(2,121.70)** |
| 8 | **Tax Expense** | | | | | |
| | Current Tax | **381.75** | **-** | **-** | **381.75** | **-** |
| | MAT credit | **-** | | **-** | **-** | **-** |
| | Deferred Tax | **-** | **-** | **584.20** | **-** | **584.19** |
| | Excess Provision reversed | **-** | **-** | **-** | **-** | **-** |
| | Net Tax Expense / (Benefit) | **381.75** | **-** | **584.20** | **381.75** | **584.19** |
| 9 | Net Profit / (Loss) for the period | **270.54** | **(310.92)** | **(1,068.64)** | **(508.42)** | **(2,705.90)** |
| 10 | **Other Comprehensive Income** | | | | | |
| | (i) Items that will not be reclassified to Profit & Loss | **-** | **-** | **22.71** | **-** | **22.71** |
| | ii) Income tax on above | **-** | **-** | **-** | **-** | **-** |
| | **Other Comprehensive Income** | **-** | **-** | **22.71** | **-** | **22.71** |
| 11 | **Total Comprehensive Income (Comprising Profit & Other Comprehensive Income) (9+10)** | **270.54** | **(310.92)** | **(1,045.93)** | **(508.42)** | **(2,683.19)** |
| | **PAID UP CAPITAL (66,70,000 nos's of equity share of Rs 10/- each)** | **667.00** | **667.00** | **667.00** | **667.00** | **667.00** |
| 12 | Earnings Per Share | | | | | |
| | (a) Basic | 4.06 | (4.66) | (16.02) | (7.62) | (40.57) |
| | (b) Diluted | 4.06 | (4.66) | (16.02) | (7.62) | (40.57) |

**Notes:**

1. This statement is prepared pursuant to the approval of shareholders for voluntary liquidation of the Company under the provisions of the Insolvency and Bankruptcy Code, 2016 ("IBC") and appointment of the Liquidator with effect from 14 July 2025, the Company has ceased to carry on business as a going concern. Accordingly, the financial statements for the year ended 31 March 2026 have been prepared on a liquidation basis instead of going concern basis of accounting.

2. The Voluntary Liquidation Process of Hemadri Cements Limited commenced with effect from 14 July 2025. Pursuant to the ongoing voluntary liquidation process, the equity shares of the Company were suspended from trading on the Bombay Stock Exchange (BSE) with effect from 24 November 2025. The Liquidator appointed IBBI-registered valuers to undertake the valuation of the Company's assets, and the valuation exercise was completed on 26 December 2025. Accordingly, the financial statements as at 31 March 2026 have been prepared on a liquidation basis and not on a going concern basis.
   The Liquidator issued a public sale notice on 26 January 2026 for the sale of certain assets of the Company. In accordance with the provisions of the Insolvency and Bankruptcy Code, 2016, the Liquidator conducted an e-auction for the sale of specified assets of the Company. The e-auction, conducted on 23 January 2026, resulted in the realisation of Rs. 4,277.00 lakhs from the sale of land aggregating to 138.25 acres, together with the factory building, staff quarters, mango garden, plant and machinery, and stores and spares pertaining to the cement manufacturing unit. The process of transfer of title deeds relating to the sale of land and building is currently in progress. Further Liquidator made the payment distribution to the claimants (creditors other than shareholders) to the extent of their admitted claims out of the amount realised from the above e-Auction. The process of distribution to the equity shareholders is under process.

3. Previous period numbers have been regrouped wherever necessary.

For Hemadri Cements Limited
(In Voluntary Liquidation)
Sd/-
Dr. Sivasamy Raju
Director
DIN:06961330

Place : Chennai
Date : 29-05-2026

# మామిడి రైతు భవితపై ఎగుమతి మేఘాలు

ఇప్పుడు ఎగుమతులూ తగ్గితే మామిడి రైతు కుదేలు

## జపాన్ వాటా స్వల్పమే... కానీ హెచ్చరిక మాత్రం తీవ్రం

**అదే అమెరికా దాకా విస్తరిస్తే మరింత ప్రమాదం**

**నాణ్యతపై అనుమానాలు పెరిగితే భారత్‌కు ప్రపంచ మార్కెట్లు దూరమయ్యే ప్రమాదం**

**ఇప్పటికే మామిడి దిగుబడులపై ఎల్‌నినో ప్రభావం**

**అకాల వర్షాలు, ఈదురు గాలులతో రాలుతున్న కాయలు**





హైదరాబాద్, మే 29 (తెలుగుప్రభ ప్రత్యేక ప్రతినిధి): మన దేశంలో.. అందునా ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో, ఆపై మహారాష్ట్రలో వేసవి అంటే మామిడి పండ్లే. రైతుల కష్టం, వ్యాపారుల ఆశలు, ఎగుమతిదారుల లాభాలు అన్నీ ఈ కాలంపైనే ఆధారపడి ఉంటాయి. అలాంటి సమయంలో భారత మామిడి పండ్లపై జపాన్ విధించిన నిషేధం దేశ మామిడి రంగంలో ఆందోళన రేపుతోంది. మన దేశం నుంచి ఎగుమతి అయ్యే మొత్తం మామిడి పండ్ల పరిమాణంలో జపాన్ వాటా కేవలం 0.13 శాతం మాత్రమే అయినా, ఈ నిర్ణయం వెనక ఉన్న సందేశం మాత్రం చాలా పెద్దది. ప్రపంచ మార్కెట్లలో భారత మామిడి నాణ్యతపై ప్రశ్నలు తలెత్తితే దాని ప్రభావం రైతుల ఆదాయాలపై తీవ్రంగా పడే ప్రమాదం కనిపిస్తోంది. ప్రపంచంలో అత్యధికంగా మామిడిని పండించే దేశం భారత్. ఏటా దాదాపు 2.8 కోట్ల టన్నుల ఉత్పత్తి జరుగుతోంది. అయితే ఇందులో కేవలం ఒక శాతం మాత్రమే... అంటే 2.8 లక్షల టన్నుల మామిడి మాత్రమే విదేశాలకు వెళ్తోంది. అయినా ఆ కొద్ది మొత్తం ఎగుమతులే రైతులకు, ఎగుమతిదారులకు చాలా మేలు చేస్తున్నాయి. ముఖ్యంగా బంగినపల్లి, అల్ఫాన్సో, కేసర్, లంగ్రా వంటి రకాలకు విదేశాల్లో విశేషమైన ఆదరణ ఉంది. జపాన్ లాంటి ప్రీమియం మార్కెట్లలో ఈ పండ్లు సాధారణ మార్కెట్ల కంటే ఎక్కువ ధర పలుకుతాయి. అందుకే జపాన్ విధించిన నిషేధం కేవలం టన్నుల లెక్కకు కాదు... విశ్వసనీయతకు సంబంధించిన అంశంగా పరిశ్రమ భావిస్తోంది.

### అమెరికా, గల్ఫ్ దేశాలు కూడా ఇదే దారిలో నడిస్తే?

ప్రస్తుతం భారత్ ఎగుమతి చేస్తున్న మామిడిని ఎక్కువగా తీసుకుంటున్నది యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్. మొత్తం మామిడి ఎగుమతుల్లో దాదాపు సగం వాటా ఆ దేశానిదే. అమెరికా, బ్రిటన్, సౌదీ అరేబియా లాంటి మరికొన్ని పెద్ద దేశాలు కూడా మన మామిడి పండ్లకు చాలా కీలకమైన మార్కెట్లు. ఈ దేశాలు భారత వ్యవసాయ తనిఖీ వ్యవస్థలపై అనుమానం వ్యక్తం చేస్తే పరిస్థితి పూర్తిగా మారిపోతుంది. జపాన్ నిర్ణయాన్ని ఆధారంగా తీసుకుని ఇతర దేశాలు కూడా కఠిన తనిఖీలు అమలు చేస్తే ఎగుమతులు భారీగా దెబ్బతినే అవకాశం ఉంది. ప్రధానంగా.. మామిడి పండ్ల విషయంలో మనం పాటిస్తున్న నాణ్యత నియంత్రణ విధానాలే ఇప్పుడు ప్రశ్నార్థకం అవుతున్నాయి. దాంతోపాటు.. మనం ఉపయోగిస్తున్న వేపర్ హీట్ ట్రీట్‌మెంట్ సదుపాయాలు (మామిడి పండ్లకు పురుగుపట్టకుండా చేసే ప్రక్రియ) విషయంలోనే వివిధ దేశాల విశ్వసనీయత మీద ఈ నిషేధం ప్రభావం చూపుతుంది. అమెరికా ఇప్పటికే భారతీయ మామిడి పండ్లకు అత్యంత విలువైన మార్కెట్‌గా ఎదిగింది. గత కొన్నేళ్లలో అక్కడి డిమాండ్ వేగంగా పెరిగింది. అమెరికాలో స్థిరపడిన భారతీయుల సంఖ్య ఎక్కువగా ఉండడం, వాళ్లంతా మామిడి పండ్లకు డిమాండు పెంచడంతో ఈ పరిస్థితి ఏర్పడుతోంది. దానికి తోడు.. ప్రవాస భార తీయ కుటుంబాలకు అత్యంత సన్నిహితంగా ఉండే అమెరికన్లు, ఇతర దేశీయులు కూడా వేసవి కాలంలో వీళ్ల ఇళ్లకు వ చ్చినప్పుడు భోజనంతో పాటు పెట్టే మామిడి పండ్ల రుచి చూ సి.. వాటికి ఫిదా అవుతున్నారు. ఇవన్నీ కలిసి అక్కడి అప్నా బజార్, పటేల్ స్టోర్ లాంటి భారతీయ మార్కెట్లలో మామిడికి మంచి డిమాండును సృష్టించాయి. అయితే మరోవైపు విమాన రవాణా ఖర్చులు దాదాపు రెట్టింపు కావడంతో ఎగుమతిదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇలాంటి సమయంలో నాణ్యతా ప్రమాణాల వివాదాలు కూడా చేరితే భారత మా మిడి పోటీ సామర్థ్యం మరింత బలహీనపడే ప్రమాదం ఉంది.

### నాణ్యత కాపాడేందుకు సంరక్షణ చర్యలు

నిజానికి మామిడిపండ్ల నాణ్యతను కాపాడేందుకు భారతీయ రైతులు, అందులోనూ తెలుగు రాష్ట్రాల రైతులు చాలా వినూత్న ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రతి ఒక్క మామిడి కాయ కు కవర్లు కడుతున్నారు. దీనివల్ల వాటి మీద మచ్చలు పడడం, పురుగులు ఆశించడం లాంటివి తగ్గుతాయి. పండు పక్వానికి వచ్చేవరకు ఆ కవర్లను అలాగే ఉంచి.. అప్పుడు కోయడం వల్ల మామిడి పండు తాజాదనం కోల్పోకుండా ఉంటుంది, అదే సమయంలో దానికి పురుగులు కూడా ఆశించక పోవడంతో పురుగుమందులు వాడాల్సిన అవసరం కూడా ఉండదు.

### రైతులపై ఇప్పటికే ప్రకృతి దెబ్బ

ఎగుమతి మార్కెట్లలో అనిశ్చితి పెరుగుతున్న వేళ రైతులు మరోవైపు ప్రకృతి విపత్తులతో పోరాడుతున్నారు. ఎల్‌నినో ప్రభావం, తీవ్రమైన ఉష్ణోగ్రతలు, అస్థిర వాతావరణం కారణంగా మహారాష్ట్రలోని అల్ఫాన్సో రకం మామిడి పండే ప్రాంతాల్లో 85 నుంచి 90 శాతం వరకు పంట నష్టం నమోదైంది. పుష్పదశలోనే చెట్లు దెబ్బతినడంతో దిగుబడులు భారీగా తగ్గాయి. ఉత్పత్తి తగ్గిపోవడంతో రైతుల ఆదాయం క్షీణించింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లాంటి రాష్ట్రాల్లో ప్రకృతి విపత్తులు సైతం మామిడి రైతును బాగా ఇబ్బంది పెడుతున్నాయి. అకాల వర్షాలు, వడగండ్లు, ఈదురుగాలుల కారణంగా మామిడి పండ్లు ఇంకా పూర్తిగా ఎదగక ముందే రాలిపోతున్నాయి. అలా నేలరాలిన కాయలు ఎందుకూ పనికిరావు. ఇప్పుడు ఎగుమతి మార్కెట్లు కూడా మూసుకుపోతే వారి పరిస్థితి మరింత సంక్లిష్టంగా మారే ప్రమాదం కనిపిస్తోంది.

### జపాన్ నిర్ణయం వెనుక అసలు హెచ్చరిక

జపాన్ మార్కెట్ పరిమాణం చిన్నదే. కానీ అక్కడి నిబంధనలు ప్రపంచంలో అత్యంత కఠినమైనవిగా గుర్తింపు పొందాయి. ఫ్రూట్ ఫ్లై లాంటి కీటకాల విషయంలో ఆ దేశం అస్సలు రాజీ పడేందుకు ఒప్పుకోదు. భారత వేపర్ హీట్ ట్రీట్‌మెంట్ కేంద్రాల పనితీరుపై అనుమానాలు వ్యక్తం చేస్తూ జపాన్ ఈ నిర్ణయం తీసుకుంది. దీంతో ప్రపంచ కొనుగోలుదారుల దృష్టి ఇప్పుడు భారత నాణ్యతా వ్యవస్థలపై పడింది. ఇదే పరిశ్రమను ఎక్కువగా కలవరపెడుతోంది.

### మార్కెట్లను కోల్పోతే రైతుకు కష్టమే

దేశీయ మార్కెట్లో మామిడి వినియోగం అధికంగానే ఉన్నప్పటికీ, ఎగుమతి మార్కెట్లు రైతులకు అదనపు ఆదాయాన్ని అందిస్తాయి. ముఖ్యంగా ప్రీమియం రకాల సాగుదారులు విదేశీ మార్కెట్లపైనే ఆధారపడుతుంటారు. జపాన్ తర్వాత అమెరికా, గల్ఫ్ దేశాలు లేదా యూరప్ మార్కెట్లు కూడా కఠిన వైఖరి అవలంబిస్తే రైతులు తమ పంటను తక్కువ ధరలకు దేశీయ మార్కెట్లో విక్రయించాల్సిన పరిస్థితి తలెత్తుతుంది. దీని ప్రభావం మామిడి సాగు విస్తీర్ణంపైనా పడే అవకాశం ఉంది.

### నాణ్యత కాపాడితేనే భవిష్యత్ భద్రం

జపాన్ నిషేధం పరిమాణపరంగా చిన్న సంఘటనగా కనిపించినా, అది భారత మామిడి ఎగుమతులకు ఒక హెచ్చరికలా మారింది. ప్రపంచంలో అతిపెద్ద ఉత్పత్తిదారుగా ఉన్న భారత్.. నాణ్యతా ప్రమాణాలు, ఎగుమతి తనిఖీ వ్యవస్థలపై మరింత దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. లేకపోతే రైతులు ప్రకృతి విపత్తులతో పాటు అంతర్జాతీయ మార్కెట్ దెబ్బనూ ఎదుర్కోవాల్సి వస్తుంది. జపాన్ తలుపు మూసినంత మాత్రాన పెద్ద నష్టం లేకపోవచ్చు. కానీ అదే సంకేతాన్ని అమెరికా, గల్ఫ్ దేశాలు అనుసరిస్తే భారత మామిడి రైతుల భవిష్యత్తుపై నిజంగానే నల్లమేఘాలు కమ్ముకునే ప్రమాదం ఉంది.

**SIGACHI LABORATORIES LIMITED**
CIN : L24230TG1994PLC018786
REGD.OFFICE : S.No : 530 & 534, Bonthapally - 502 313.
Gummadidala Mandal, Sangareddy District, Telangana.
Tel No.: 040 - 23204230 / 23204273, Website : www.slllab.com
Email : sigachilaboratories@yahoo.co.in

**31 మార్చి, 2026తో ముగిసిన త్రైమాసిక మరియు సంవత్సర కాలానికి ఆడిట్ చేసిన ఆర్థిక ఫలితాల యొక్క సారాంశం**

(రూ.లక్షలలో)

| క్ర. సం | వివరములు | ముగిసిన త్రైమాసికం | | | ముగిసిన సంవత్సరం | |
|---|---|---|---|---|---|---|
| | | 31.03.2026 ఆడిట్ చేసినది | 31.12.2025 ఆడిట్ చేయనిది | 31.03.2025 ఆడిట్ చేసినది | 31.03.2026 ఆడిట్ చేసినది | 31.03.2025 ఆడిట్ చేసినది |
| 1 | కార్యకలాపాల నుండి మొత్తం ఆదాయం | 99.15 | 106.86 | 80.91 | 400.48 | 378.18 |
| 2 | నికర లాభం /(నష్టం) కాలానికి (పన్ను, మినహాయింపదగిన ఐటంలకు ముందు) | (54.34) | 81.64 | (85.48) | 180.90 | 152.22 |
| 3 | నికర లాభం /(నష్టం) కాలానికి పన్ను ముందు (మినహాయింపదగిన ఐటంల తరువాత) | (54.34) | 81.64 | (85.48) | 180.90 | 152.22 |
| 4 | నికర లాభం /(నష్టం) కాలానికి పన్ను తరువాత (మినహాయింపదగిన ఐటంల తరువాత) | (54.69) | 61.54 | (90.27) | 133.97 | 119.10 |
| 5 | మొత్తం సమగ్ర ఆదాయం / (నష్టం) కాలానికి (లాభం/ (నష్టం) కాలానికి (పన్ను తరువాత) మరియు ఇతర ఇతర సమగ్ర ఆదాయం (నష్టం) (పన్ను తరువాత) కలిగి ఉన్నది) | (305.86) | 181.43 | (237.22) | 155.62 | 331.82 |
| 6 | చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ రూ. 10/- ఒక్కొక్కటి) | 675.31 | 675.31 | 675.31 | 675.31 | 675.31 |
| 7 | ఇతర ఈక్విటీ (రీవాల్యుయేషన్ రిజర్వులు మినహా) | - | - | - | 3357.28 | 3201.66 |
| 8 | ప్రతి వాటా ఆర్జనలు (రూ.10/- ఒక్కొక్కటి) (కొనసాగుతున్న మరియు నిలిపివేసిన కార్యకలాపాల కొరకు బేసిక్ మరియు డైల్యూటెడ్ (రూ.లలో) | (0.81) | 0.91 | (1.34) | 1.98 | 1.76 |

సూచన:
1. పైన తెల్పినవి సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ మరియు డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్ఛేంజీ, మెట్రో పాలిటన్ స్టాక్ ఎక్ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్‌తో దాఖలు చేయబడిన 31.03.2026తో ముగిసిన త్రైమాసిక మరియు సంవత్సర కాలానికి ఆడిట్ చేసిన ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక నమూనా సారాంశం. ఆడిట్ చేసిన ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి నమూనా స్టాక్ ఎక్ఛేంజి వెబ్‌సైట్ (www.msei.in) మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్ (www.slllab.com) వద్ద కూడా అందుబాటులో ఉన్నవి. దీనిని ఈ దిగువ ఇవ్వబడిన క్యూఆర్ కోడ్ స్కాన్ చేయడం ద్వారా కూడా చేయవచ్చును.
2. పైన తెల్పిన ఆడిట్ చేసిన ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు సిఫార్సు చేయబడినవి మరియు 29 మే, 2026న జరిగిన వారి సంబంధిత సమావేశము(లు) వద్ద డైరెక్టర్ల బోర్డుచే ఆమోదించబడినవి.

Place : Hyderabad
Date : 29-05-2026

By Order of the Board
for Sigachi Laboratories Limited
Sd/-
T.R.Sekhar
Executive Director
DIN:02943146

# ధాన్యం కొనుగోళ్ల లక్ష్యం తగ్గింపు సరికాదు

**ప్రభుత్వ ప్రకటనపై మాజీ మంత్రి హరీశ్ రావు ఆగ్రహం**

హైదరాబాద్, మే 29 (తెలుగుప్రభ): ధాన్యం కొనుగోళ్ల లక్ష్యాన్ని 90 లక్షల మెట్రిక్ టన్నుల నుంచి 75 లక్షల మెట్రిక్ టన్నులకు సైలెంట్‌గా తగ్గించిన మంత్రి ఉత్తమ్..మరికొన్ని రోజుల్లో ఏకంగా "కొనుగోళ్లు పూర్తయ్యాయి" అని ప్రకటిస్తారేమో! అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ప్రకటన విడుదల చేశారు. ఒకవైపు రాష్ట్రంలో కోటి 41 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అయ్యిందని ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటోందని, మరోవైపు కొనుగోళ్లను కేవలం 75 లక్షల మెట్రిక్ టన్నులకు పరిమితం చేయడం ఎలా సమంజసమని ప్రశ్నించారు. "చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేస్తాం" అని ప్రకటిస్తూ, అదే సమయంలో లక్ష్యాన్ని తగ్గించడం రైతులను మోసం చేయడమేనని ఆరోపించారు.దేశంలోనే రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోళ్లు చేస్తున్నామని చెప్పే ముందు, 202021 యాసంగి సీజన్‌లో బీఆర్ఎస్ ప్రభుత్వం 92.39 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి దేశ చరిత్రలోనే రికార్డు సృష్టించిందని గుర్తు చేశారు. ప్రస్తుత ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్ల నిర్వహణలో పూర్తిగా విఫలమైందని హరీశ్ రావు విమర్శించారు. రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద ఇబ్బందులు పడుతుండగా, కొనుగోళ్లు సజావుగా సాగుతున్నాయని ప్రభుత్వం చెప్పడం వాస్తవాలకు విరుద్ధమన్నారు. . ధాన్యం కొనుగోళ్లలో లక్ష్యాల కంటే రైతుల ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇవ్వాలని, చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేసి ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని బీఆర్ఎస్ తరఫున డిమాండ్ చేశారు.

# మేధో తెలంగాణ దిశగా అడుగులు

**పోటీ పరీక్షల యువతకు ప్రభుత్వం ప్రోత్సాహం**

**వార్షిక 2025 పుస్తకావిష్కరణలో మంత్రి పొన్నం**

హైదరాబాద్, మే 29 (తెలుగుప్రభ): తెలంగాణ యువత ప్రభుత్వ ఉద్యోగాలను అధిక సంఖ్యలో సాధించేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతోందని బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. పోటీ పరీక్షల్లో సమకాలీన అంశాల ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని "వార్షిక 2025" పేరుతో సమగ్ర కరెంట్ అఫైర్స్ పుస్తకాన్ని బీసీ స్టడీ సర్కిల్‌లో శుక్రవారం ఆయన విడుదల చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ పోటీ పరీక్షల్లో దాదాపు 20 నుంచి 25 శాతం ప్రశ్నలు కరెంట్ అఫైర్స్ ఆధారంగానే వస్తున్నాయని, అభ్యర్థులకు సమకాలీన అంశాలపై పట్టు పెంచేందుకు ఈ పుస్తకాన్ని రూపొందించామని పేర్కొన్నారు. 2025 సంవత్సరంలో జరిగిన జాతీయ, అంతర్జాతీయ, ప్రాంతీయ సంఘటనలు, ప్రముఖ వ్యక్తులు, విశేషాలను ఇందులో సమగ్రంగా పొందుపరిచినట్లు చెప్పారు. పుస్తకానికి సంపాదకత్వం వహించిన బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ మామిడి హరికృష్ణను ఆయన అభినందించారు. ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 12 బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా ఉచిత శిక్షణ, అవసరమైన సదుపాయాలు కల్పిస్తోందని మంత్రి తెలిపారు. ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని యువత ప్రభుత్వ ఉద్యోగాలను సాధించాలని పొన్నం ఆకాంక్షించారు.

# పారదర్శక పాలనకు కట్టుబడి ఉన్నాం

**ఆర్టీఐ కమిషన్ సభ్యులతో సీఎం రేవంత్ రెడ్డి**

**చట్టం అమలుపై సమీక్ష.. కేసుల పరిష్కారంపై చర్చ**



హైదరాబాద్, మే 29 (తెలుగుప్రభ): రాష్ట్రంలో సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) అమలును మరింత సమర్థవంతంగా కొనసాగిస్తామని, పారదర్శక పాలనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో సమాచార హక్కు చట్టం కీలక సాధనమని, ప్రజలకు ప్రభుత్వంపై నమ్మకం పెరగాలంటే పారదర్శకత, జవాబుదారీతనం అత్యంత అవసరమని పేర్కొన్నారు. శుక్రవారం జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో రాష్ట్ర సమాచార ప్రధాన కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి, కమిషనర్లు బోరెడ్డి అయోధ్య రెడ్డి, పీవీ శ్రీనివాస్, దేశాల భూపాల్ ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తైన సందర్భంగా రాష్ట్ర సమాచార కమిషన్ చేపట్టిన కార్యక్రమాలు, ప్రజలకు అందించిన సేవలు, పెండింగ్ కేసుల పరిష్కారం, వివిధ ప్రభుత్వ శాఖల్లో సమాచార హక్కు చట్టం అమలు పరిస్థితులపై కమిషన్ సభ్యులు ముఖ్యమంత్రికి వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజల్లో ఆర్టీఐ చట్టంపై అవగాహన పెంచేందుకు చేపట్టిన కార్యక్రమాలు, ఫిర్యాదుల విచారణలో తీసుకున్న చర్యలు, పారదర్శక పరిపాలన కోసం అమలు చేస్తున్న విధానాలపై సమగ్ర నివేదికను సమర్పించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ శాఖలు ప్రజలకు సమాచారం అందించడంలో మరింత చురుకుగా వ్యవహరించాలని సూచించారు. సమాచార హక్కు చట్టం ద్వారా సామాన్య ప్రజలకు త్వరితగతిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదులు, అప్పీళ్లను వేగంగా పరిష్కరించే దిశగా కమిషన్ కృషి చేయాలని సూచించినట్లు సమాచారం. రాష్ట్రంలో డిజిటల్ పరిపాలనను మరింత బలోపేతం చేస్తూ సమాచార వ్యవస్థలను ప్రజలకు చేరువ చేసే దిశగా ప్రభుత్వం పనిచేస్తోందని ముఖ్యమంత్రి తెలిపారు. సమాచార హక్కు చట్టం అమలులో తెలంగాణ ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. సమావేశంలో రాష్ట్ర సమాచార కమిషన్ సభ్యులు మాట్లాడుతూ.. ప్రభుత్వ సహకారంతో ప్రజలకు మరింత వేగవంతమైన, పారదర్శక సేవలు అందించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. సమాచార హక్కు చట్టంపై ప్రజల్లో అవగాహన పెంపొందించడంతో పాటు, కేసుల పరిష్కారాన్ని వేగవంతం చేసేందుకు చర్యలు కొనసాగిస్తున్నట్లు వివరించారు.

# కాంగ్రెస్ ఓబీసీ వ్యతిరేక పార్టీ




**కర్ణాటక ప్రస్తుత పరిస్థితులే నిదర్శనం**

**స్వార్థ రాజకీయాల కోసమే ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ**

**బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు**

సూర్యాపేట, మే 29(తెలుగుప్రభ): కర్ణాటకలో ఓబీసీ సీఎంను కుర్చీ దింపి, ఓసీ సీఎంను కూర్చోబెట్టిందని, కాంగ్రెస్ అధికారంలో ఉన్న మూడు రాష్ట్రాల్లో అగ్రకులాలకు చెందిన వారిని ముఖ్యమంత్రును చేసిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రాంచందర్ రావు విమర్శించారు. ఓబీసీల గురించి మాట్లాడే అర్హత కాంగ్రెస్ పార్టీకి లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో నిర్వహించిన బీజేపీ జిల్లా స్థాయి కార్యకర్తల శిక్షణ తరగతులకు రాంచందర్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓబీసీలపై కాంగ్రెస్ కురిపిస్తున్నదంతా మొసలి కన్నీరేనని మండిపడ్డారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ముస్లింల ఓట్ల కోసం మతాన్ని రెచ్చగొట్టి రాజకీయం చేసిందని ఆయన ఆరోపించారు. తెలుగువారి ఆత్మగౌరవాన్ని కాంగ్రెస్ పార్టీ దెబ్బతీస్తే, ఆ అవమానం భరించలేకే ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించారని గుర్తుచేశారు. కాంగ్రెస్ ముక్త్ భారత్ నినాదాన్ని మొదట ఇచ్చింది ఎన్టీఆర్ అని గుర్తు చేశారు. అలాంటి కాంగ్రెస్ పార్టీకి చెందిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం కేవలం రాజకీయ స్వార్థం కోసమేనని విమర్శించారు. గతంలో ఎన్టీఆర్‌ను అవమానపరిచినందుకు కాంగ్రెస్ పార్టీ బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

### కమీషన్ల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం

ధాన్యం కొనుగోళ్లలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధి కోసం రూ. 13 లక్షల కోట్ల నిధులను కేటాయించిందని ఆయన స్పష్టం చేశారు. కేంద్రం అన్ని రకాలుగా నిధులు ఇస్తున్నా, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం బాధ్యత లేకుండా ప్రవర్తిస్తోందని విమర్శించారు. గత బీఆర్ఎస్ పాలనలో తెలంగాణకు అన్యాయం జరగ్గా, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం కమిషన్ల కోసమే పనిచేస్తోందని ధ్వజమెత్తారు. నిద్రపోతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీజేపీ చేపట్టిన రైతు గోస బీజేపీ భరోసా యాత్రనే మేల్కొల్పిందని ఈ సందర్భంగా గుర్తుచేశారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో బీజేపీ జెండా ఎగరడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పార్టీ కార్యకర్తలంతా కమిట్‌మెంట్ తో పనిచేసి, పార్టీని మరింత ముందుకు తీసుకెళ్లాలని రాంచందర్ రావు పిలుపునిచ్చారు. సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షురాలు చల్ల శ్రీలత రెడ్డి, శానంపూడి సైదిరెడ్డి, రంగరాజు రుక్మారావు,జూకంటి సత్యనారాయణ, మన్మథ రెడ్డి, బండపల్లి పాండురంగాచారి తదితరులు పాల్గొన్నారు.

# 18 ఏళ్లుగా శంకుస్థాపనకే

## హెచ్‌ఎండీఏ సెంట్రల్ ఆఫీస్ నిర్మాణానికి దక్కని మోక్షం

**హైటెక్స్ సమీపంలో 8.5 ఎకరాల స్థలం కేటాయింపు**

**18 ఏళ్ల క్రితం శంకుస్థాపన చేసిన నాటి సీఎం వైఎస్సార్**


**ఇప్పటికీ మొదలుకాని నిర్మాణ పనులు**

**రూ.1,500 కోట్ల విలువైన భూమిపై స్పష్టత కరువు**

**భూమిని ఇతర అవసరాలకు కేటాయించారా?**

**అడ్డంకులు ఉన్నాయా అనేది ప్రశ్నార్థకం**

**పైగా ప్యాలెస్‌కు కార్యాలయ మార్పుపై చర్చ**



సిటీబ్యూరో, మే 29 (తెలుగుప్రభ): హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్‌ఎండీఏ) ప్రధాన కార్యాలయం కోసం మాదాపూర్ హైటెక్స్ సమీపంలోని న్యాక్ ప్రాంతంలో కేటాయించిన 8.5 ఎకరాల భూమి చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుతం ఈ భూమి మార్కెట్ విలువ సుమారు రూ.1,500 కోట్లకు పైగా ఉండటమే ఇందుకు కారణం. 2008 ఆగస్టు 24న అప్పటి ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి స్వయంగా భూమిపూజ చేసి శంకుస్థాపన చేసిన ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు దాదాపు రెండు దశాబ్దాలు గడిచినా నిర్మాణ దశకు చేరుకోకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది. ప్రపంచ స్థాయి ప్రమాణాలతో 10 నుంచి 15 అంతస్తుల భవన నిర్మాణానికి ఇజ్రాయెల్‌కు చెందిన యాషర్ ఆర్కిటెక్ట్స్ సంస్థ ప్రత్యేక డిజైన్లు కూడా సిద్ధం చేసింది. సుమారు రూ.80 నుంచి రూ.100 కోట్ల వ్యయంతో 4.5 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో సెంట్రల్ ఆఫీస్ నిర్మాణం చేపట్టాలని ప్రతిపాదించినప్పటికీ ఆ ప్రాజెక్టు శంకుస్థాపనకే పరిమితమైంది. ఈ నేపథ్యంలో హెచ్‌ఎండీఏ ప్రధాన కార్యాలయానికి కేటాయించిన 8.5 ఎకరాల భూమి ప్రస్తుత పరిస్థితి ఏంటన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. భూమిని ఇతర అవసరాలకు కేటాయించారా? లేక నిర్మాణం చేపట్టడంలో ఏవైనా అడ్డంకులు ఉన్నాయా? అనే అంశాలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని పట్టణాభివృద్ధి వర్గాలు పేర్కొంటున్నాయి.

### కార్యాలయాల మార్పులతో కోట్ల భారం

సొంత ప్రధాన కార్యాలయం లేకపోవడంతో హెచ్‌ఎండీఏ కార్యాలయాలు తరచూ ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి మారుతున్నాయి. పైగా ప్యాలెస్, గ్రీన్‌ల్యాండ్స్, తార్నాక, స్వర్ణజయంతి కాంప్లెక్స్ వంటి ప్రాంతాల్లో కార్యాలయాలు నిర్వహిస్తూ వస్తున్నారు. ప్రతి మార్పు సందర్భంగా ఫర్నిచర్, పార్టిషన్లు, ఎలక్ట్రికల్ పనులు, ఎయిర్ కండిషనింగ్ ఏర్పాట్ల పేరుతో కోట్లాది రూపాయల వ్యయం జరుగుతోందని అధికారులు చెబుతున్నారు. అయినప్పటికీ సొంత ప్రధాన కార్యాలయ నిర్మాణంపై ముందడుగు పడకపోవడం విమర్శలకు దారితీస్తోంది. భూమి, డిజైన్లు, ప్రాథమిక ప్రణాళికలు సిద్ధంగా ఉన్నప్పటికీ నిర్మాణం ప్రారంభం కాకపోవడంపై ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి.

### ప్రజలకు, అధికారులకు ఇబ్బందులే

హెచ్‌ఎండీఏ కార్యాలయం తరచూ మారడం వల్ల ప్రజలతో పాటు అధికార యంత్రాంగం కూడా ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ప్రస్తుతం అమీర్‌పేటలోని స్వర్ణజయంతి కాంప్లెక్స్‌లో కార్యకలాపాలు కొనసాగుతుండగా, మరోసారి బేగంపేటలోని పైగా ప్యాలెస్‌కు తరలించే ప్రయత్నాలు జరుగుతున్నట్లు సమాచారం. ఇక హెచ్‌జీసీఎల్(హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్) కార్యాలయం నానక్‌రాంగూడలో కొనసాగుతుండటంతో వివిధ విభాగాల మధ్య సమన్వయా నికి కూడా ఇబ్బందులు తలెత్తుతున్నాయని అధికారులు చెబుతున్నారు. ముఖ్యమంత్రి శంకుస్థాపన చేసిన ప్రతిష్టాత్మక ప్రాజెక్టు దాదాపు 18 ఏళ్లుగా ముందుకు సాగకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తోందని నగరాభివృద్ధి నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఇకనైనా ప్రభుత్వం న్యాక్ ప్రాంతంలోని కేటాయించిన స్థలంలో హెచ్‌ఎండీఏ శాశ్వత ప్రధాన కార్యాలయ నిర్మాణాన్ని ప్రారంభించి, సంస్థకు సొంత భవనాన్ని అందించాలని ప్రజలు, ఉద్యోగులు కోరుతున్నారు.

**హెచ్‌ఎండీఏ భవన ప్రాజెక్టు**
- **స్థలం:** 8.5 ఎకరాలు
- **ప్రాంతం:** హైటెక్స్ సమీపం, న్యాక్ ప్రాంతం
- **శంకుస్థాపన:** 24 ఆగస్టు 2008
- **శంకుస్థాపన చేసింది:** వైఎస్ రాజశేఖర్ రెడ్డి
- **అంచనా వ్యయం:** రూ.80 – 100 కోట్లు
- **నిర్మాణ విస్తీర్ణం:** 4.5 లక్షల చదరపు అడుగులు
- **ప్రస్తుత భూమి విలువ:** సుమారు రూ.1,500 కోట్లు
- **ప్రస్తుత పరిస్థితి:** నిర్మాణం ప్రారంభం కాలేదు